ప్రకాశం జిల్లా తేదీ:02.02.2025

**నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ట్రాఫిక్ నియంత్రణ డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. కంభం మండలం, కందులాపురం గ్రామానికి చెందిన కేతం శ్రీనివాసులు (ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రెసెంట్ మరియు సభ్యులు) ఆదివారం కంభం పోలీస్ స్టేషన్ లో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారికి అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ DJI Air3s కెమెరాను అందచేసినారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ గారు పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్స్ వినియోగంపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు.

జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కంభం సీఐ మల్లికార్జున రావు, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కంభం ఎస్సై నరసింహారావు మరియు సిబ్బంది ఉన్నారు.




PRAKASAM
POLICE

